# Dravidian University Students Selected in Campus Selection

తేది: 28.06.2018

ద్రావిడ విశ్వవిద్యాలయం ప్రాంగణ ఎంపికల విభాగం ఆధ్వర్యంలో బయోటెక్నాలజీ విభాగంలో గురువారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. ఉదయం 10.30 గంటల నుండి నిర్వహించిన ఈ ప్రాంగణ ఎంపికలో మిల్క్‌లేన్ డైరీ సర్వీసెస్ ప్రైవేటు లిమిటెడ్ ప్రతినిధులు పాల్గొని ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ ఇంటర్వ్యూలలో బిఎస్సీ, ఎమ్ఎస్సీ విద్యార్థులు పాల్గొనగా 9 మంది విద్యార్థులను ఎంపిక చేసుకున్నట్లు కంపెనీ హెచ్ఆర్ మేనేజర్ జయప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ, కులసచివులు ఆచార్య బి.తిరుపతిరావులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ ప్లేస్‌మెంట్ అధికారి డా.ఎమ్.సి.కేశవమూర్తి, విభాగాధిపతి డా.బత్తుల శ్రీనివాస్, కంపెనీ ప్రతినిధులు జయప్రసాద్, డా.మానికందన్, డా.జీవన్య, విభాగ ఆచార్యులు పాల్గొన్నారు.

